క్లుప్తంగా

నేడు ఉచిత బస్‌పాస్ మేళా

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో గురువారం యాదగిరిగుట్ట డిపో ఆధ్వర్యంలో దివ్యాంగులకు బస్‌పాస్ మేళాను నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికేట్ జీరాక్స్, ఫొటో వెంట తీసుకుని రావాలన్నారు.

ఉచిత రాగిజావ శిబిరం ప్రారంభం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

బీబీనగర్: మండల కేంద్రంలోని బైపాస్‌రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద బాంబినో వర్మిసెల్లీ ఫుడ్ పరిశ్రమ ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని పురస్కరించుకుని ఉచిత రాగిజావ శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగళ్‌రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు అక్బర్, బాంబినో పీఆర్ మేనేజర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ హుండీ ని బుధవారం లెక్కించారు. ఏడాదికిగాను రూ. 17,790 ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాసర్ల మంజుల, కొయ్యడ సైదులుగౌడ్, మాజీ సర్పంచ్‌లు పాశం సంజయ్‌బాబు, కానుగు యాదమ్మ, బాలరాజు, మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రతినిధులు పాశం రఘుపతి, లందగిరి భీమయ్య, లందగిరి వెంకటేశం, ఆకుల ఇంద్రసేనారెడ్డి, మల్లేశం, కానుగు శేఖర్, కుడుముల బస్వారెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన రేగు బక్కమ్మ(65) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ నిధి ద్వారా మృతురాలి కుటుంబానికి రూ. 30 వేల ఆర్థిక సాయాన్ని చైర్మన్ మందడి లక్ష్మీనర్సిహ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్‌రెడ్డి, నల్ల లక్ష్మీ, సిబ్బంది దంతూరి నర్సింహ, గాజరాజు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

భువనగిరి : పట్టణంలోని 17వ వార్డు పరిధిలోని దివ్యాంగులకు బుధవారం కౌన్సిలర్ చెన్న స్వాతిమహేష్ సహకారంతో నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు గాదె శ్రీనివాస్, గౌరి శంకర్, పోకల నర్సయ్య, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు



పుష్పగుచ్ఛం అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

భువనగిరిటౌన్ : ఉగాది పండుగ పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు బుధవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్‌సోహెల్, జిల్లా మైనార్టీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ మజహార్‌పాషా, నాయకులు మహ్మద్ రఫియోద్దీన్‌గోరీ, జమీల్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి



ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

వలిగొండ : రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మండలంలోని టేకులసోమారం గ్రామంలో బుధవారం అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిట్యాల నుంచి భువనగిరి వరకు రోడ్డు వెడల్పుచేసి, మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో యాదయ్య, లింగస్వామి, శంకర్ ,అజయ్, పరమేష్, స్వామి ,మదరాజు, వెంకటేష్ , రాజు, ఫయాజ్ బాబా,గణేష్, బాలు, మురళి, శశాంక్ ,వినయ్ పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు మంజూరు



డబుల్ రోడ్డుగా మారనున్న పోచంపల్లి చెరువు కట్ట



విస్తరణ జరగనున్న రోడ్డు

పోచంపల్లి నుంచి రేవనపల్లి వరకు విస్తరణ

- టెండర్లు కూడా పూర్తి
- త్వరలో పనులు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : పర్యాటక కేంద్రమైన పోచంపల్లిలోని ఇరుకు రోడ్లకు మోక్షం లభించనుంది. ఇటీవల ప్రభుత్వం పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహం నుంచి రేవనపల్లి వరకు డబుల్‌రోడ్డు విస్తరణ కోసం మెయింటనెన్స్ ఆఫ్ రూరల్ రోడ్స్(ఎంఆర్ఆర్) కింద రూ.2.10 కోట్లు మంజూరు చేసింది. ఇదిలా ఉండగా ఇటీవల పోలీస్‌స్టేషన్ నుంచి గాంధీ విగ్రహం వరకు సుమారు రూ.7 కోట్ల వ్యయంతో సెంట్రల్ లైటింగ్, డివైడర్‌తో కూడిన నాలుగు లేన్ల రోడ్డు ఏర్పాటైంది. తాజాగా మరో రోడ్డు మంజూరు కావడంతో రవాణా సౌకర్యాలు మరింత మెరుగు కానున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు

కాగా గాంధీ విగ్రహం నుంచి టూరిజం పార్కు వరకు రోడ్డు ఇరుకుగా ఉంటుంది. భూదాన్‌పోచంపల్లికి వచ్చే పర్యాటకులు వచ్చే తమ టూరిస్ట్ బస్సులను మూలమలుపులతో కూడిన ఇరుకురోడ్లలో నడపడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక రేవనపల్లి, గౌస్‌కొండ, రాంలింగంపల్లి, ఇంద్రియాల, శివారెడ్డిగూడెం, పెద్దరావులపల్లి గ్రామాలకు వెళ్లడానికి ఇదే ప్రధాన రోడ్డు. దాంతో పోచంపల్లి నుంచి రేవనపల్లి వరకు రోడ్డు విస్తరిస్తే ఆయా గ్రామాలకు రవాణా మరింత సులభతరం అవుతుంది. ఇదిలా ఉంటే రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు, షాపులు కోల్పోయే వారికి తగిన పరిహారం ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

పూర్తయిన టెండర్లు

గాంధీ విగ్రహం నుంచి రేవనపల్లి వరకు 1.5 కిలోమీటర్ల దూరం రోడ్డు వేయనున్నారు. పోచంపల్లి, రేవనపల్లి గ్రామాలను కలుపుతూ మధ్య ఉన్న పోచంపల్లి చెరువుకట్టను సైతం వెడల్పు చేసి అభివృద్ధి పరచనున్నారు. ఇటీవల రోడ్డుకు సంబంధించి టెండర్లు కూడ పూర్తయ్యాయి. అగ్రిమెంట్ పూర్తి కాగానే పనులను ప్రారంభిస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

ఊరు అభివృద్ధి చెందుతది



పోచంపల్లి నుంచి రేవనపల్లివరకు డబుల్‌రోడ్డు అయితే మున్సిపాలిటీలో విలీనమైన మా ఊరు కూడ అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నాం. చెరువు కట్ట పైన ప్రయాణించాలంటే వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారు. చెరువు కట్టను కూడా విస్తరిస్తే రవాణా సాఫీగా ఉంటుంది. రోడ్డు పనులను త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నాం.

–నారి యాదయ్య, రేవనపల్లి

ప్రజలంతా సహకరించాలి



పర్యాటక కేంద్రమైన పోచంపల్లి గాంధీ విగ్రహం నుంచి రేవనపల్లి వరకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ప్రధాన రోడ్లను విస్తరిస్తున్నాం. ఇందుకు ప్రజలంతా సహకరించాలి. పనులను త్వరలో ప్రారంభించేందుకు కృషి చేస్తున్నాం.

–చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్, భూదాన్‌పోచంపల్లి

అగ్రిమెంట్ దశలో ఉంది



గాంధీ విగ్రహం నుంచి రేవనపల్లి పంచాయతీ రోడ్డు విస్తరణకు ప్రభుత్వం ఎంఆర్ఆర్ కింద నిధులు మంజూరు చేసింది. టెండర్లు కూడ పూర్తయ్యాయి. అగ్రిమెంట్ పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తాం. అందులో భాగంగానే పోచంపల్లి – రేవనపల్లి గ్రామాల మధ్య ఉన్న చెరువు కట్టను 25 ఫీట్లకు విస్తరిస్తాం.

–వెంకటేశం, పీఆర్ ఏఈ

సమాజాన్ని చైతన్య పరిచే రచనలు రాయాలి



మాట్లాడుతున్న ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్

భూదాన్‌పోచంపల్లి : సమాజాన్ని చైతన్య పరిచే రచనలు రాయాలని కవి, జర్నలిస్ట్ ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్ అన్నారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో బుధవారం రాత్రి త్రివేణి సాహితీ సంఘం, కేవీటీ స్పోర్ట్స్ క్లబ్, శ్రీ సూర్య యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులు తమ కవితలను చదివి వినిపించారు. అనంతరం కవులను సన్మానించారు. అదేవిధంగా వివిధ చేతివృత్తుల్లో విశిష్ట సేవలందిస్తున్న లంగారు సావిత్రమ్మ, ఇబ్రహీంపట్నం సుశీల, అనబత్తుల లక్ష్మమ్మ, దోర్నాల లక్ష్మి, కొంగరి వజ్రమ్మ, మాకం నరహరిలకు ఉగాది పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో త్రివేణిసాహితీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తడక యాదగిరి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుంటి దయానంద్, గజ్జెల రామకృష్ణ, అర్బన్‌బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, బడుగు చండీకేశ్వర్, పట్నం కృష్ణకుమార్, రావిరాల స్వామి, భారత లవకుమార్, సూరెపల్లి రాము, డాక్టర్ పాండాల మహేశ్వర్, దోర్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

బొమ్మలరామారం : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని రజక సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. వీరనారీ ఐలమ్మ రజకుల ఆత్మగౌరవానికి ప్రతీకని ఆమె వీరోచిత పోరాట చరిత్ర భావి తరాలకు తెలిసేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడిజర్ల భూపాల్, భరత్ కుమార్, లింగం,అనిల్, బాలకృష్ణ,జంగయ్య, పాపులు, లింగయ్య, నర్సింహ,రాములు, నగేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు పనులకు శంకుస్థాపన



కల్వర్టు పనులకు శంకుస్థాపన చేస్తున్న కుడుదుల నగేష్

ఆలేరురూరల్ : మండలంలోని మంతపురి గ్రామం నుంచి నల్లపోచమ్మ గుడికి వెళ్లేదారిలో వాగుపై కల్వర్టు నిర్మాణ పనులకు బుధవారం జెడ్పీ ఫ్లోర్ లీడర్ కుడుదుల నగేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్యనర్సింహులు, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, రాములు, శంకర్, సంతోష్, గౌష్, మధుసూదన్, బాలయ్య పాల్గొన్నారు.

ముగిసిన తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు



బొమ్మలరామారం : పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు



రామన్నపేట : పూజలు నిర్వహిస్తున్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీ తిరమల నాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. ఉదయం స్వామి వారికి అభిషేకం పూజా హారతులు చేశారు. సాయంత్రం స్వామి వారికి మొక్కుబడి సేవలు నిర్వహించారు. పండిత సన్మానం అనంతరం స్వామి వారిని ఉత్సవాలు పరి సమాప్తి అయినట్లు ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనరసింహాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, అభివృద్ధి కమిటి నిర్వహకురాలు మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, రంగా రామాగౌడ్, గుల్లని మహేష్, జమాలొద్దిన్, బూడిద రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,భూపతి శ్రీనివాస రావు,తిర్మణి నాగరాజు గౌడ్,మదిరే మహేష్, బుడిద సాయి కుమార్ గౌడ్,మనుక రాజు తదితరులు పాల్గొన్నారు.

శంభులింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కసుతాల శశిధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మొగిలి లింగయ్య, తాటిపాముల స్వామిగౌడ్ ఠాకూర్ బలరాంసింగ్, రావీటి సతీష్, మధు, రంగయ్య, మల్లేశం, బాబురావు, సోమయ్య, దేవరకొండ ఉపేంద్రాచారి, ఎడ్ల సత్తిరెడ్డి, ఆలయ అర్చకుడు పందిళ్ల విద్యాసాగరశర్మ, వార్డుసభ్యులు పోచబోయిన జయలక్ష్మీ, ఎల్లయ్య, జినుక శాంతిశేఖర్, మెరుగు ఉపేందర్, నర్సింహ పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం అందజేయాలి



అకాల వర్షాలకు దెబ్బతిన్న పొలాలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

వలిగొండ : వడగళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఏసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎం. తుర్కపెల్లి, మొగిలిపాక గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాగేలి సుధాకర్, దంతూరి సత్తయ్య, చినుకని మల్లేష్, మంద నర్సింహా, రావుల పద్మారెడ్డి,నవీన్ రెడ్డి, కానతాల అశోక్ రెడ్డి, బంధారపు రాములు పాల్గొన్నారు.

కవి సమ్మేళనం

భువనగిరిటౌన్ : పట్టణంలోని సుందరయ్య భవన్‌లో ఉగాది పండుగను పురస్కరించుకుని మల్లారెడ్డి మెమోరియల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ జహంగీర్, కాచరాజు జయప్రకాశ్‌రావు, ఫిసియోద్దీన్, సామ మల్లారెడ్డి, బాలనర్సయ్య, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



వాటర్ క్యాన్లు అందజేస్తున్న బీర్ల అయిలయ్య

రాజాపేట : వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో బుధవారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్, బాలరాజు గౌడ్, రాంజీ నాయక్ చౌహాన్, నరేష్, ఎర్రోళ్ల బాబు, సుధాకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు కమ్యూనిటీ భవనాల ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కప్రాయిపల్లి, శివారెడ్డిగూడెం, ధర్మారెడ్డిపల్లి గ్రామాలల్లో సీడీపీ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ భవనాలను గురువారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ బాలశంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు



వేడుకల్లో పాల్గొన్న నిర్వాహకులు, బహుమతులు పొందిన విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణంలో పాలకూర్ల శివయ్య స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీమదాంధ్ర మహాభారత అవతరణ సహస్రాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. పద్య కంఠస్థ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానికంగా అత్యుత్తమ సేవలు అందిస్తున్నందుకుగాను వైద్యంలో డాక్టర్ ప్రియాంక, సాహిత్యంలో బడుగు శ్రీరాములు, విద్యలో శివరంజనికి ఉత్తమ పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి, మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య, తదితరులు ఉన్నారు.

సుద్దాలలో ఘనంగా బోనాలు

గుండాల : ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకొని మండలంలోని సుద్దాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడకులస్తులు శ్రీ కంఠమహేశ్వర స్వామికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడ ఉపేంద్రరవీందర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు యామగాని వెంకటేష్, జై గౌడ ఉద్యమ రాష్ట్ర కార్యదర్శి గూడ మధుసదన్, ఉపాధ్యక్షుడు రవి, కిషన్, అయిలయ్య, యాదయ్య, మల్లయ్య, సోమన్న పాల్గొన్నారు.



బోనాలు ఎత్తుకు వస్తున్న మహిళలు

ఊరూరా.. ఉగాది సంబరాలు

- పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పంచాంగం చదివి వినిపించిన అర్చకులు
- ఉగాది పచ్చడిని పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు



భువనగిరి : పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకులు



యాదగిరిగుట్ట రూరల్: వంగపల్లి శివాలయంలో..



చౌటుప్పల్ : కంఠమహేశ్వర ఆలయంలో..



మోత్కూరు : రామలింగేశ్వర స్వామి ఆలయంలో..

భువనగిరి : తెలుగు సంవత్సరాది ఉగాదిని బుధవారం ఊరూరా.. ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పచ్చడిని తయారు చేసి పంపిణీ చేశారు. పలు ఆలయాల్లో అర్చకులు పంచాంగాన్ని చదివి వినిపించారు. పట్టణంలో శ్రీ హరిహార పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శోభకృత్ నామ సంవత్సర పంచాంగాన్ని క్లబ్ ఇంటర్నేషనల్ కార్యదర్శి ఇరుకుల్ల రామకృష్ణ ఆవిష్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర శర్మతో పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రవీందర్,కార్యదర్శి చంద్రశేఖర్,కోశాదికారి భాస్కర్, వెంకటేశ్వర్లు, సోమన్న, ప్రభాకర్, శ్రీనివాస్, మాదవ్ ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, వంటేరు సువర్ణ, కర్రె వెంకటయ్య, రాములు, రమేష్, కుండె పద్మ, ఉపసర్పంచ్ రేపాక స్వామి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : శోభకృత్‌నామ తెలుగు సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు లింగస్వామి, నాగరాజు, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్, దేవాలయ అధ్యక్షుడు సుర్కంటి మహేందర్‌రెడ్డి, గోశిక నర్సింహ, పాశం సంజయ్‌బాబు, భావనాఋషి, గోవర్ధన్ రెడ్డి, ఎంఎస్.గౌడ్, శేఖర్, సురేందర్‌రెడ్డి, భాస్కర్, పరమేష్, రాంరెడ్డి, పర్వతాలు, ధనుంజయ, వెంకటేశం పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల వ్యాప్తంగా శుక్రవారం శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఆలయాలు, గ్రామపంచాయతీల వద్ద పంచాంగ శ్రవణాన్ని చదివి వినిపించారు.

రామన్నపేట : శోభకృత్ నామ సంవత్సర తెలుగు ఉగాది పర్వదిన వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. వేడుకల్లో సర్పంచ్‌లు గోదాసు శిరీష, గుత్తా నర్సింహా రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, కాటెపల్లి సిద్దమ్మ, ధర్నె రాణి, ముత్యాల సుజాత, ఉప్పు ప్రకాష్, చిల్లర కైలాసం, నీల జయలక్ష్మీ, యాదాసు కవిత, కడమంచి సంధ్య, జెల్లెల లక్ష్మమ్మ, రేఖ యాదయ్య, బందెల యాదయ్య, కోళ్ల స్వామి, పిట్ట కృష్ణారెడ్డి, మెట్టు మహేందర్‌రెడ్డి, సోమయ్య, పోలబోయిన అండాలు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బీరప్ప దేవాలయంలో కురుమ సంఘం అధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఉగాది పచ్చడి నిర్వహించారు. మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం ఉగాది పచ్చడిని ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగోని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా ఉగాది పండుగ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయాల్లో పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ బాల్ నర్సింహ, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్‌గౌడ్,కొంజోజు అంజనేయులు, ఎంపీటీసీలు అనిత ఈశ్వర్ గౌడ్, ఫక్కీరు రాజేందర్ రెడ్డి, శ్రీహరి నాయక్, ఈదమ్మ, సర్పంచ్‌లు వసంతా శ్రీనివాస్ గౌడ్, దామోదర్ గౌడ్, అరుణఆనంద్, గణేష్, మహేష్ గౌడ్, బీరప్ప, ఆశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఉగాది పండుగను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మాజీ సర్పంచ్‌లు బీసు చందర్ గౌడ్, పూర్ణచందర్‌రాజు, యాస లక్ష్మారెడ్డి, నాతి రాజు, పోతగాని మల్లేశం గౌడ్, బండారు సత్యనారాయణ, సుల్తాన్ పురుషోత్తం, దేవస్థాన కమిటీ చైర్మన్ జహంగీర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయం వద్ద వేద పండితులు నందిభట్ల లక్ష్మీనారాయణ శాస్త్రీ ఆధ్వర్యంలో పంచాగ శ్రవణం నిర్వహించారు.

సంస్థాన్ నారాయణపురం: మండల వ్యాప్తంగా శోభకృత్ నామ సంవత్సర ఉత్సవాలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. బీరప్ప దేవాలయంలో కురుమ సంఘం అధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నారగోని అంజయ్య, పూరోహితులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం శోభకృత్ తెలుగు నామ సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో, సనాతన సాంప్రదాయంగా వస్తున్న కల్వల సుధాకర్‌రావు నివాస ప్రాంగణంలో ప్రకాశ్ రాయుడు ఆధ్వర్యంలో పంచాగ శ్రవణాన్ని చదివి వినిపించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పాలక వర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, పలువురు కౌన్సిలర్లు, రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, దాసరి తిరుమలేష్, రెడ్ క్రాస్‌సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ పిచ్చయ్య, మేఘారెడ్డి, నాగార్జున్‌రెడ్డి రాజు, మత్స్యగిరి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా బుధవారం ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయం, శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయాల్లో అర్చకులు శోభకృత్ నామ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. అనంతరం ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీల చైర్మన్లు బడుదు చండీకే శ్వర్, అంకం యాదగిరి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలవ్యాప్తంగా బుధవారం తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. కొలనుపాక సోమేశ్వరాలయంలో, ఆలేరు పట్టణంలోని శివాలయంలో పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. కార్యక్రమంలో పుట్ట మల్లేషం, సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, వంగాల శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి: శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో ..



సంస్థాన్ నారాయణపురం : భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న అర్చకుడు



వలిగొండ : పంచాంగం చదివి వినిపిస్తున్న నందిబట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి



ఆత్మకూరు(ఎం): పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న పురోహితులు



బొమ్మలరామారం : ఫక్కీరుగూడెంలో..



అడ్డగూడూరు : లక్ష్మీదేవికాల్వలో పంచాంగ శ్రవణం చదివి వినిపిస్తున్న పూజారి